కూడళ్లను పరిశీలించిన సుడా చైర్మన్

పాంటెన్లను పరిశీలిస్తున్న సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కార్పొరేషన్, నవంబర్ 2: నగరంలోని కూడళ్లలోని పాంటెన్లను సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శనివారం పరిశీలించారు. లైటింగ్ పాంటెన్లు ఎందుకు పని చేయడం లేదని కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నిర్వహణ బాధ్యత రెండు సంవత్సరాలు కాంట్రాక్టర్‌దే అయినప్పటికీ ఎందుకు పని చేస్తలేవని ప్రశ్నించారు. వారం లోగా మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఈఈ యాదగిరి, నాయకులు శ్రవణ్ నాయక్, పెద్దిగారి తిరుపతి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కీర్తి కుమార్, మాసూం ఖాన్, అస్తపురం రమేశ్, మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యం: ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు

మేనిఫెస్టో విడుదల చేస్తున్న బీఎన్ రావు, వైద్యులు

విద్యానగర్, నవంబర్ 2 : దేశంలో పేదరికంతో పాటు నిరుద్యోగ సమస్య తీవ్రంగా మారిందని, ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే దానిని రూపుమాపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్ రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మైత్రి హోటల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు వివిధ శాఖల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల సభలో తన వంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకే తాను ఎమ్మెల్సీగా బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి. కిషన్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన మల్ల నరేశ్, డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, డాక్టర్ అలీమ్ మాట్లాడుతూ, డాక్టర్ల నుంచి ఇప్పటివరకు ఎవరూ ఎమ్మెల్సీగా బరిలో నిలబడలేదని, మొదటిసారిగా బి.ఎన్.రావు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాటం చేయడంలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారని, ఇలాంటి వ్యక్తికి పార్టీ నుంచి టికెట్ ఇస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మేనిఫెస్టో ఆవిష్కరించారు. సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఐక్యత, అభివృద్ధి సమ్మేళనం విజయవంతం చేయాలి

వీణవంక, నవంబర్ 2: కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగే మాల, మాల ఉపకులాల ఐక్యత అభివృద్ధి సమ్మేళనం విజయవంతం చేయాలని మాల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేడి అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ, విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలు చాలా వెనుకబడ్డారని పేర్కొన్నారు. మాలలందరూ ఒకే వేదికపై ఉండాలని, నేడు జరిగే సమ్మేళనానికి మాల, మాల ఉపకులాల బాంధవులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎలుక ఆంజనేయులు, జిల్లా ప్రధానకార్యదర్శి పోతుల రాజరత్నం, నాయకులు పాల్గొన్నారు.

వీణవంకలో సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య

ఉద్యోగులకు ప్రత్యేకంగా యోగా శిక్షణ

- యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం
- కలెక్టర్ పమేలా సత్పతి
- ఉత్సాహంగా జిల్లాస్థాయి యోగా పోటీలు

తల్లి యోగా ఆసనాలు వేస్తుండగా సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్న కలెక్టర్

కొత్తపల్లి, నవంబర్ 2: యోగా మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తూ నిత్య నూతన ఉత్సాహాన్నిస్తుందని, వచ్చే నూతన సంవత్సరం నుంచి జిల్లాలోని ఉద్యోగులకు యోగాలో ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా క్రీడలు యువజన శాఖ, యోగా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందన్నారు. నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం, యోగా చేయడం తప్పనిసరని పేర్కొన్నారు. తనకు యోగా అంటే అమిత అభిమానమని, అవకాశం ఉంటే క్రీడాకారిణిగా, కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు. పాఠశాలలు, ఇళ్లల్లో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకూడదని, యోగాతో అనంత ప్రతిభ

తల్లి ఆసనాలను కెమెరాలో బంధించి..

కలెక్టర్ పమేలా సత్పతి తల్లి ప్రవమయి ఆచార్య యోగపై ఉన్న మక్కువతో ఓ సాధారణ క్రీడాకారిణిగా స్థానిక బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల్లో పాల్గొన్నారు. నిత్యం తాను వేస్తున్న ఆసనాలను పోటీల సందర్భంగా తనలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక దొరికిందని భావించిన ఆమె, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అద్వితీయ ప్రతిభ చూపారు. ఏకంగా రజత పతకాన్ని కైవసం చేసుకోవడమేగాక తన కూతురైన కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా జ్ఞాపిక తీసుకున్నారు. ఇది తమ జీవితంలో మరుపురాని ఘట్టమంటూ ఇరువురు వ్యాఖ్యానించారు. కాగా, ఆమె వేసిన ఆసనాలను కలెక్టర్ తన సెల్‌ఫోన్ ద్వారా ఆసక్తిగా చిత్రీకరించారు.

సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. ఇటీవల జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన జిల్లాకు చెందిన దీపక్ స్ఫూర్తితో జిల్లా క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ, నవ్వడం కూడా యోగాలో ఒక భాగమని, కరోనా సమయంలో యోగాతో చాలా మంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నారని తెలిపారు. మరో అతిథి అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ, నిరంతర యోగా సాధనతో దేన్నైనా సాధించే సత్తా ఏర్పడుతుందన్నారు. జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఎక్కువ పోటీల్లో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యోగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. సుధాకర్, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్‌కుమార్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కోచ్‌లు వి. కిష్టయ్య, రామకృష్ణ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 300 మంది ఉద్యోగులు, క్రీడాకారులు 8-17, 17-21, 21-30, 30-50, 50+ వయసు విభాగాల పోటీల్లో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

రాంనగర్, నవంబర్ 2: కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రాష్ట్రంలో చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వే ప్రభుత్వ పథకాల అమలుకు ఎక్స్ రేలా పని చేస్తుందని, కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశమంతా చేపడుతామని పేర్కొన్నారు. కరీంనగరంలోని డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కుల గణన సమగ్ర కుటుంబ సర్వేపై కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకతపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్‌రోల్‌మెంట్ అధికారులతో ప్రతి గడపకూ వెళ్లి చెప్పాల్సిన అంశాలపై కార్యకర్తలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. బండి సంజయ్ తెలంగాణకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ఎద్దేవాచేశారు. నాలుగైదు రోజుల్లో నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేశ్, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఇంటింటి సర్వేకు కసరత్తు

సప్తగిరికాలనీలో ఇంటింటికి స్టిక్కర్స్ వేసే ప్రక్రియను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చాడగోండ బుచ్చిరెడ్డి

కార్పొరేషన్, నవంబర్ 2: ప్రభుత్వం సమగ్ర కుల గణనలో భాగంగా చేపడుతున్న ఇంటింటి సర్వేకు నగరపాలక సంస్థ పరిధిలో కసరత్తు మొదలైంది. నగరంలోని 60 డివిజన్ల వారీగా కుటుంబ సర్వే కోసం సిబ్బంది ఆయా డివిజన్లలో శనివారం నుంచి ఇంటింటికీ స్టిక్కర్స్ వేసే ప్రక్రియ చేపట్టారు. ఈ నెల 5 వరకు తమకు కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి ఇంటిలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయన్న విషయాన్ని తెలుసుకొని ఆమేరకు ఇంటికి స్టికర్స్ వేస్తున్నారు. దీనిని అనుసరించి ఈ నెల 6 నుంచి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాల పూర్తి వివరాలను సిబ్బంది నమోదు చేయనున్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల సిబ్బందికి ఈ విషయంపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 150 ఇళ్లకు ఒకరిని కేటాయించి ఈ సర్వే పనులు చేపడుతున్నారు. సప్తగిరికాలనీలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను స్థానిక కార్పొరేటర్ చాడగోండ బుచ్చిరెడ్డి పరిశీలించారు. ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని స్టికర్స్ వేయాలని సిబ్బందికి సూచించారు. సర్వే పకడ్బందీగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక అధికారులు తెలిపారు.

సహకార సంఘం నూతన బిల్డింగ్ పనుల పరిశీలన

సైదాపూర్, నవంబర్ 2: మండలకేంద్రంలోని వెన్కేపల్లి-సైదాపూర్ సహకార సంఘం నూతన బిల్డింగ్ నిర్మాణాలు, హాల్ పనులను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు శనివారం పరిశీలించారు. బిల్డింగ్ నిర్మాణవివరాలను అడిగి తెలుసుకున్నారు. సహకార సంఘాలు అభివృద్ధి పథంలో నడిచేలా సభ్యులు సహకారం అందించాలన్నారు. వెన్కేపల్లిలో వెన్కేపల్లి-సైదాపూర్ సింగిల్‌విండో అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మునిపాల రవి, సీఈవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన చార్జీలు సకాలంలో విడుదల చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 2: హాస్టల్, గురుకుల విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం హర్షణీయమని, వీటిని సకాలంలో విడుదల చేసి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హాస్టల్ స్టూడెంట్స్ పేరెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయిత బ్రహ్మయ్య సూచించారు. శనివారం నగరంలోని మంకమ్మతోటలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమావేశంలో మాట్లాడారు. పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే అత్యధిక శాతం ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల హాస్టళ్లలో వసతి పొందుతున్నారని పేర్కొన్నారు. వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో మెస్ చార్జీలు పెంచగా, కాస్మొటిక్ చార్జీలు కూడా సుదీర్ఘ కాలం తర్వాత పెరిగాయన్నారు. అలాగే, పాత చార్జీలు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండగా, విద్యార్థులు, వసతి గృహాల సంరక్షకులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పెంచినట్లు ప్రకటనలు చేయడం కాకుండా, పెండింగ్‌లో ఉన్న చార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు వీరగోపాల్, మాధవరావు, లక్కాకుల హరీశ్‌కుమార్, పైడి రాంకుమార్, తైదల రాములు, వీరగోని లక్ష్మి, దండి రమ, కాశబోయిన రాజయ్య, ఇట్టబోయిన వెంకటేశం, రవీందర్, మహేశ్‌యాదవ్, బుర్ర రమేశ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు సర్వే బాధ్యతలు అప్పగించాలి

తెలంగాణచౌక్, నవంబర్ 2: ప్రభుత్వం కుల గణన సర్వే బాధ్యతలను అంగన్‌వాడీ టీచర్లకు అప్పగించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్‌అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు టేకుమల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు. నగరంలోని యూనియన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కులగణనకు సంబంధించి అంగన్‌వాడీ టీచర్లలందరికీ శిక్షణ ఇప్పించి మెటీరియర్ అప్పగించి పది వేల చొప్పున ఇస్తామన్న ప్రభుత్వం, ఇప్పుడు వారిని పక్కనబెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయులతోనే సర్వే చేయిస్తుండడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో అంగన్‌వాడీ టీచర్ల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. వెంటనే కులగణన సర్వే విధులను అంగన్‌వాడీ టీచర్లకు అప్పగించాలన్నారు. లేనియెడల సర్వే పనుల్లో ఏవిధంగా కూడా అధికారులకు అంగన్‌వాడీ టీచర్లు సహకరించరని తెలిపారు. సమావేశంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'సర్వేకు ఎస్‌జీటీలనే ఎంచుకోవడం సరికాదు'

కమాన్‌చౌరస్తా, నవంబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వే కోసం కేవలం ఎస్‌జీటీ ఉపాధ్యాయులను, అది కూడా ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులనే ఎంచుకోవడాన్ని ఎస్‌జీటీ ఫోరం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా సర్వే బాధ్యతలు కేటాయించాలని ఎస్‌జీటీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అలుమల్ల అనిల్‌కుమార్ రెడ్డి, కోశాధికారి పానుగంటి నర్సింహాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు కోరారు.

నేడు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమం

కమాన్‌చౌరస్తా, నవంబర్ 2 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నమోదులో భాగంగా, ఆదివారం గాయిని సంధ్య ఆరు గంటల పాటు పాటలు పాడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సల్వాజి మ్యూజికల్ గ్రూప్ నిర్వాహకుడు సల్వాజి సంధ్యాప్రవీణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సల్వాజి మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ టీం పర్యవేక్షణలో ఆరు గంటల పాటు సంధ్య ప్రముఖ గాయిని కేఎస్ చిత్ర పాడిన పాటలు పాడతారని తెలిపారు. ఉదయం 9.45 ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లాకు చెందిన కళాకారులు హాజరై, ప్రోత్సహించాలని కోరారు.

రక్తదానం.. పండ్ల పంపిణీ

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 2: పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదినం సందర్భంగా శనివారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై రక్తదానం చేశారు. అలాగే, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గంగుల లక్ష్మీనర్సమ్మకు ప్రముఖుల నివాళి

లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జీవీఆర్, నాయకులు

కార్పొరేషన్, నవంబర్ 2: కరీంనగర్‌లో శనివారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ దశదినకర్మకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ లక్ష్మీ నర్సమ్మ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గంగుల సుధాకర్, వెంకన్న, కమలాకర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేలు భండారు లక్ష్మిరెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు వీ.శ్రీనివాస్ గౌడ్, రాజేశం గౌడ్, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పుట్టా మధుకర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, సుంకె రవిశంకర్, వైద్యారోగ్య మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కోతి కిశోర్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ తదితర ప్రముఖులు లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చల్లా హరిశంకర్, జగన్మోహన్, నరేందర్, తుంగపాటి మధు, బొమ్మరాతి వేణు, జెన్నాయికోడే చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నోసా నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న వీసీ

సీఎంను కలిసిన వీసీ ఉమేశ్‌కుమార్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 2 : శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాతవాహన వీసీగా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వీణవంక, నవంబర్ 2: అక్రమంగా తరలిస్తున్న 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తానాబాద్‌కు చెందిన మోటం గణేశ్, నీలు గొండ నంబయ్య మండలంలోని పలు గ్రామాల్లో పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో రెడ్డిపల్లి గ్రామంలో పోలీసులు పట్టుకొని ఆటోను సీజ్ చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఇంజినీరింగ్, లా కళాశాలలు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న మణికంఠ రెడ్డి

కమాన్‌చౌరస్తా, నవంబర్ 2 : శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ప్రభుత్వ ఇంజినీరింగ్, లా కళాశాలలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో ఉన్న యూనివర్సిటీకి ప్రభుత్వ ఇంజినీరింగ్, లా కళాశాలలను మంజూరు చేసుకున్నారని, కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు కూడా జిల్లాలోని ఎస్‌యూకు అనుబంధంగా ప్రభుత్వ ఇంజినీరింగ్, లా కళాశాల ఏర్పాటయ్యేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. శాతవాహన యూనివర్సిటీలో నేటికీ కొత్త కోర్సులు, అనుబంధ ఇతర కళాశాలలు లేకపోవడం, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు భర్తీ కాకపోవడంతో యూనివర్సిటీ విద్యా ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, సతీశ్, శ్రావణ్, పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థి ప్రతిభ

కొత్తపల్లి, నవంబర్ 2 : కొత్తగూడెంలో ఈ నెల 3 నుంచి 5వ వరకు జరుగనున్న ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎస్ జైదీప్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో అద్భుత ప్రతిభ చూపిన జైదీప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని చెప్పారు. విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా. ఇ ప్రసాదరావు, డైరెక్టర్స్ అభినందించారు.

గిద్దెపెరుమాళ్ల ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 2 : జిల్లా కేంద్రంలోని గిద్దె పెరుమాండ్ల స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శిథిలమైన ధ్వజస్తంభం స్థానంలో భక్తుల సహాయంతో నూతనంగా మరొకటి ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో మారుతి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11.45 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం ఉంటుందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

దత్తత ఉత్తర్వుల జారీ

కలెక్టరేట్, నవంబర్ 2: నగరంలోని బాలసదనానికి చెందిన పదేళ్ల బాలికను జిల్లాలోని పిల్లలు లేని దంపతులకు దత్తత ఇవ్వగా, శనివారం కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలిక చదువు, తల్లిదండ్రులతో ఉన్న అనుబంధం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు లేని దంపతులు ప్రభుత్వ నిబంధనల మేరకు దత్తత తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, డీసీపీవో పర్వీన్, ఎన్ఐసీ పీవో తిరుపతి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఇన్‌చార్జి పీపీ నియామకం

కోర్టుచౌరస్తా, నవంబర్ 2: జిల్లా కోర్టు ఇన్‌చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రస్తుతం నా